RNI NO : APTEL/2013/54450


నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

నగరనిజం
www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 28 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 21 సోమవారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# జపాన్ పర్యటనలో కిటాక్యూషు నగరాన్ని సందర్శించిన తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం





హైదరాబాద్ / నగరనిజం : జపాన్ పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం పర్యావరణహిత కిటాక్యూషు నగరాన్ని సందర్శించింది. హైదరాబాద్‌లో ఎకో టౌన్ అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ రంగాల్లో అనేక జపాన్ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ ప్రతినిధి బృందంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అధికారులు పాల్గొన్నారు. కిటాక్యూషు నగర మేయర్ కజుహిసా టెక్యూచి తో సమావేశమై పర్యావరణ అనుకూల సాంకేతికతలు, పరిశుభ్రమైన నగర మోడల్స్, నదుల పునరుజ్జీవన విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఈఎక్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్సీ, నిప్పాన్ స్టీల్ ఇంజినీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమితా హోల్డింగ్స్ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ పై ఒప్పందాలు కుదుర్చుకుంది. హైదరాబాద్‌ను శుభ్రమైన, సుస్థిర నగరంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ ఒప్పందాలు చేపట్టారు. ఒకప్పుడు కాలుష్యంతో ఇబ్బందులు ఎదుర్కొన్న కిటాక్యూషు ఇప్పుడు ప్రపంచంలోని పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఎలా మారిందో మేయర్ కజుహిసా టెక్యూచి వివరించారు. తమ అనుభవాలు, ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణతో పంచుకోవాలని ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సుస్థిరత అనేది ఇకపై ఐచ్ఛికం కాదని, భవిష్యత్తు తరాల కోసం పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు హైదరాబాద్‌లో ఎకో టౌన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమల అభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణ కూడా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ పరిశ్రమల అభివృద్ధికి అనువైన రాష్ట్రంగా ఎదుగుతుందని, పారదర్శక పాలన, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, మౌలిక సదుపాయాల ఆధారంగా జపాన్ కంపెనీల పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని అన్నారు. హైదరాబాద్ కిటాక్యూషు మధ్య విమాన సర్వీస్ ప్రారంభించాలని, అలాగే హైదరాబాద్‌లో జపనీస్ భాషా పాఠశాల ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై చర్చ జరిగింది. జపాన్‌లో యువ శక్తి కొరత ఉన్న నేపథ్యంలో మన యువతకు జపనీస్ భాషపై నైపుణ్యం కలిగిస్తే, అంతర్జాతీయంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రతినిధి బృందం మురాసాకి నది పునరుజ్జీవన ప్రాజెక్టును సందర్శించింది. గతంలో కాలుష్య కాసారంగా ఉన్న ఈ నది పరిశుభ్రమైన నదీతీరంగా మారిన తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందానికి నగర మేయర్ కజుహిసా టకేచీ ఆత్మీయ స్వాగతం



హైదరాబాద్ / నగరనిజం :ప్రఖ్యాత జపాన్‌లోని కిటాక్యూషు నగరంలో తెలంగాణ రైజింగ్ బృందానికి స్థానిక సాంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందానికి నగర మేయర్ కజుహిసా టకేచీ ఆత్మీయ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఒకప్పుడు అత్యంత కాలుష్యపూరిత నగరంగా పేరొందిన కిటాక్యూషు, గాలి, నీరు, నేలల్లో తీవ్ర కాలుష్యం నెలకొన్న దుస్థితిని ఎదుర్కొంది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన పరిరక్షణ చర్యల వల్ల నగరం అభివృద్ధి చెందింది. ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణ, రీసైక్లింగ్, సుస్థిరత వంటి అంశాల్లో కిటాక్యూషు ప్రపంచవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచింది. కాలుష్య నివారణకు నగర పాలకులు తీసుకున్న చర్యలు, ప్రస్తుతం అమలులో ఉన్న విధానాలను మేయర్ కజుహిసా టకేచీ నేతృత్వంలోని బృందం ముఖ్యమంత్రికి వివరించింది. ఈ సందర్శన సందర్భంగా తెలంగాణ బృందం పర్యావరణ పునరుజ్జీవనం, సుస్థిర నగరాభివృద్ధికి కిటాక్యూషు అనుసరించిన మార్గాలను సవివరంగా అధ్యయనం చేసింది.

# బి.ఎన్. రెడ్డి నగర్‌లో ఘనంగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు





బి.ఎన్. రెడ్డి నగర్ / నగరనిజం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, అభివృద్ధి శిల్పి, విజన్ 2047 ఆవిష్కర్త ,ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ పరిధిలో ఉన్న బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ సిరిపురం కాలనీ ఫేస్-1లో ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమాన్ని మల్కాజిగిరి టిడిపి ఆడ హక్కు కమిటీ సభ్యుడు గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రానికి జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకుంటూ, ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలంటూ కార్యకర్తలు సంకల్పం తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవినేని చక్రవర్తి మున్సిపల్ కార్మికులకు స్వీట్స్, బట్టలు పంపిణీ చేసి వారి సేవలను అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, కషప్, సాగర్, కార్పెంటర్ శీను, శ్రీనివాస్ నేత, సాయి, రాజేష్, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక టిడిపి శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. నాయకత్వానికి న్యాయం చేసే నాయకుడిగా, అభివృద్ధి సాధించిన ప్రభుత్వానికి ప్రతిరూపంగా చంద్రబాబు నిలిచారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కేక్ కట్ చేసి బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఆయన్ను మళ్ళీ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బావికాడి శంకర్
- ఇబ్రహీంపట్నం ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20 ( నగరనిజం ) : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భావికాడి శంకర్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని పాషా,నరహరి స్మారక కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో ఆయన మాట్లాడుతూ... ఈ నెల 25, 26, 27 తేదీలలో జరగనున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ, గురుకుల హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్, ఔట్సోర్సింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలన్నారు. రాష్ట్ర మహాసభలలో విద్యారంగ సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా లక్ష్మణ్, కార్యదర్శిగా మద్దెల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా వినయ్, వినోద్, సహాయ కార్యదర్శులుగా శ్రీహరి, మధు, సాయిఫ్, తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మస్కు చరణ్, డివిజన్ అధ్యక్షులు వంశీ, కార్యదర్శి తరంగ్, శశివర్ధన్, విక్రమ్, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# " మహిళలకు భద్రత కల్పించాలి "





- బీజేపీ పాలనలో హరించబడుతున్న మహిళా హక్కులు
- మోడీ పాలనలో ప్రమాదంలో..మహిళలు, దళిత, గిరిజన హక్కులు
- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ నాయకురాలు టి.జ్యోతి
- జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమాలు
- మహిళల హామీలను పూర్తిగా విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- కులాంతర వివాహాలకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి
- ఐద్వా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ
- మహిళ 33 శాతం రిజర్వేషన్ల అమలుకు వెనకాడుతున్న మోడీ
- దేశంలో మహిళలకు భద్రత కరువు
- దేశ స్వాతంత్రోద్యమం, సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న మనువాదులు
- మహిళలను చైతన్య పర్చేందుకే మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర
- ఇబ్రహీంపట్నంలో ముగిసిన మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20 ( నగరనిజం ) : కేంద్రంలోని మోడీ పాలనలో మహిళలు దళిత, గిరిజనుల హక్కులు ప్రమాదంలో పడ్డాయని అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం సీనియర్ నాయకురాలు టి జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా హక్కుల పరిరక్షణ కోసం జ్యోతిరావు పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఏప్రిల్ 14వ తేదీన ప్రారంభమైన పూలే అంబేద్కర్ యాదిలో మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా 18 జిల్లాల్లో పర్యటించి ఇబ్రహీంపట్నంలో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సభలో వారు రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతితో కలిసి పాల్గొన్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి జ్యోతి, మల్లు లక్ష్మి మాట్లాడుతూ... దళిత, గిరిజన, బలహీన వర్గాలు, మహిళల హక్కుల కోసం కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే, అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్త్రీ హక్కుల కోసం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెడుతున్న సందర్భంగా నాటి పాలకులు అడ్డుకుంటే తన మంత్రి పదవినే తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. స్వాతంత్ర ఉద్యమంతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేకమంది మహిళా వీరమణులు పోరాడి సధించుకున్న మహిళా హక్కులను నేడు ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు దేశం కృష్ణ పరిస్థితులు ఎదుర్కొంటుందన్నారు. మోడీ నాయకత్వంలోని బీజేపీ పాలనలో భారత రాజ్యాంగం, మహిళల హక్కులను పక్కన పెట్టే



పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందన్నారు. భారత రాజ్యాంగ స్థానంలో మనుధర్మాన్ని అమలు చేసేందుకు కుట్ర పండుతోందన్నారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. మహిళల నిష్పత్తి తగ్గుతుందని చెప్పారు. కుల దురంకార హత్యలు కొనసాగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. సమాన పనికి సమాన వేతనం అందడం లేదన్నారు. మహిళలకు ఉపాధి కరువైందని తెలిపారు. బేటి బచావో.. బేటి పడావో అని మోడీ అంటున్నాడు.. తప్ప మహిళలప జరుగుతున్న దాడులు, హింసలు, అత్యాచారాలు, కుల దురహంకార హత్యల గురించి నోరు మెదపడం లేదని విమర్శించారు. కతువా, హత్రాస్, ఉన్నావో, మణిపూర్ ఘటనలో బీజేపీ మంత్రులు నిందితుల పక్షాన ఉండి వారిపై కేసులు పెట్టొద్దు అంటూ ప్రదర్శనలు చేసిన ఘనత కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికే దక్కిందని విమర్శించారు. బిల్కీస్ భానోపై అత్యాచారం, ఆమె కుటుంబీకుల హత్య కేసులో నేరం నిర్ధారణకు జరిగి జీవిత ఖైదీ అనుభవిస్తున్న 11 మందిని విడుదల చేయించడమే కాకుండా శాలువాలతో సత్కరించారని విమర్శించారు. మహిళా మలయోధుల పైన లైంగిక వేధింపులు జరిగినప్పుడు నిందితులపై కేసు నమోదు చేయడానికి మోడీ ప్రభుత్వం వెనకాడిందన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసమే బాధితులకు పక్షాన నిలవకుండా హంతకుల పక్షాన మోడీ ప్రభుత్వం నిలుస్తోందని విమర్శించారు. మహిళల్లో మూఢనమ్మకాలను పెంచేందుకు కొత్త కొత్త రూపాల్లో తన విధానాలను అమలు చేయాలని చూస్తుందన్నారు.

**● మహిళలకు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం**

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్న కాపాడుతామని ప్రజాస్వామ్యాన్ని పునర్జిస్తోందని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం మాట తప్పిందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్రంలో అధికారం కొచ్చి ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ కార్మికుల, విద్యార్థులు, యువకులు, మహిళలు చేస్తున్న పోరాటాలను నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తుందని విమర్శించారు. మునిసిపల్, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజన కార్మికులు, మహిళల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు ఐద్వా ఉద్యమిస్తుందని హెచ్చరించారు. మహిళా హక్కుల పరిరక్షణ దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కోసం ఉద్యమాలు చేపడతామని చెప్పారు. బాలికలు, మహిళపై జరుగుతున్న హింసను, లైంగిక వేధింపులను అరికట్టి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో, కాలేజీల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు వేయాలన్నారు. ఓటీటీ, వెబ్సైట్ సీరియల్ ల వల్ల పిల్లలపై ప్రభావం పడుతోందని, దీన్ని బ్యాన్ చేయాలని కోరారు. పోర్న్ వెబ్సైట్లో చైనా, మలేషియా, సింగపూర్లలో నిషేధించారని భారత దేశంలో కూడా నిషేధించాలని సూచించారు. గంజాయి, మద్యం, బెల్ట్ షాపులో మాదకద్రవ్యాలు విక్రయాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి కోరారు. కులాంతర వివాహాల రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం అనుసరిస్తున్న అనేక ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళలోకం చైతన్యం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో బృందం నాయకులను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం అధ్యక్షులు అరుణ జ్యోతి, సహాయ కార్యదర్శులు ఆశాలత, సరళ, కోశాధికారి భారతి, రాష్ట్ర నాయకులు నాగలక్ష్మి, శశికళ, సాయిలీల, వినోద,గీత,వరలక్ష్మి, అనురాధ, జిల్లా కార్యదర్శి సుమలత, జిల్లా నాయకులు కవిత, అరుణ, ఇందిరా, మున్నీ, ఉమ, షఫీ ఉన్నిసా బేగం, మమత, స్వప్న, బలమణి తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి భ్రమరాంబ- మల్లికార్జున స్వామి నంది, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహం, శిఖర ప్రతిష్ట మహోత్సవం



(నగర నిజం )20 ఏప్రిల్ నగర నిజం రిపోర్టర్, శ్రీను యూసుఫ్పూర్, మం. రాయికోడ్, జిల్లా, సంగారెడ్డి. బిచ్కుంద గురు సోమయప్ప స్వామి ఆధ్వర్యంలో మండలం లోని యూసుఫ్ పూర్ గ్రామం లో నూతనంగా నిర్మించిన ఆలయం లో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు జరుపనున్నట్లు నిర్వాహకులు మాలిపట్లోళ్ల సంగారెడ్డి తెలిపారు. మూడు రోజుల పాటు ఆలయ ప్రాంగణం లో అధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయాన్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తీర్థ ప్రసాదలు స్వికరించాలని కోరారు.కార్యక్రమాల వివరాలు..తేది. 21-4-2025 న గణపతి పూజా. స్వస్తి పుణ్యహ వాచనము, అంకురార్పరం, ఋుత్వికరణం, నాంది సమారాధన, పంచగవ్రప్,ప్రధాన కలశస్థాపన,మంటపారాధన, మహా మంగళ హారతివిగ్రహా లకు ఆవాహిత దేవత హవనం జలాధివాసం.మహామంగళ హారతి తీర్థప్రసాద వితరణలు ఉంటాయి.22-4-2025 న మండపారాధన,స్థాపిత దేవత హవనములు, ధాన్యాది వాసమ, మంగళహరతి, శయ్యదివాసము, రాజోపచారములు, నిద్ర కలశ స్థాపన, హారతి తీర్థప్రసాద వితరణ చేస్తారన్నారు.23-4-2025 బుధవారం రోజు మండపారాధన జయాది హెూమం, పిఠాస్కారం. గర్త వ్యాసంమ్ దాదుత్యాసం దాతుస్కము శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య. మహాస్వామిజీ గారి అమృత హస్తములచే యా%శీ%త్ర.ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట కళ్యాణ్సము. స్వామివారికి అలంకరణ.బలిహరణం. ధర్మం, మంగళహారతి. తీర్థ ప్రసాద. వితరణ మహా అన్నదాన కార్యక్రమం జరుగును. కావున సమస్త భక్తులందరూ కూడా ఈ మహెూత ర మైన, కార్యక్రమంలో తమవంతు తన. మన. ధన.రూపకంగా సమర్పించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు,వైదిక నిర్వహణసస్థాన్ మఠం బిచ్కుంద,ఆశ్రమ అర్చక బృందం. శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ స్వామి, శ్రీసద్గురు బండయప్ప స్వామి, శ్రీ సద్గురు వీరేశ్వర శివాచర్య మహాస్వామిజి స్వామి ధనశ్రీ వారు ముఖ్య అతిధిగా విచ్చేయనున్నారు. పూర్తి వివరాలకు నిర్వాహకులు మాలిపట్ల సంగారెడ్డి పటేల్ 995194 32636 సంప్రదించాలని కోరారు.

# మహిళలను కించపరిచే అందాల పోటీలను రద్దు చేయాలి

- పి ఓ డబ్ల్యు, పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని డిమాండ్,





ఖమ్మం: ఏప్రిల్ 20, ( నగర నిజం ప్రతినిధి ):వచ్చేనెల మే 7 తారీఖున హైదరాబాదులో నిర్వహించే ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద అనుబంధ ప్రగతిశీల మహిళా సంఘం పి. ఓ. డబ్ల్యు పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీల కోసం మహిళలను విలాస వస్తువులుగా చూపిస్తూ వారిని ఆట బొమ్మల గా మారుస్తూ ప్రపంచ 72వ అందాల పోటీలను హైదరాబాదులో నిర్వహించడాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని, అందాల పోటీలు నిర్వహించి వందల కోట్లు డబ్బులు ఖర్చు చేసి తెలంగాణ ప్రతిష్ఠను పెంచుతామని చెప్పి దిగజారుస్తూ మహిళలను ఘోరంగా అవమానిస్తున్న తెలంగాణ ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్థూ మే 7 నుండి 31 వరకు నిర్వహించే అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాగానే మహిళలకు 2500, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ జీవన భృతి 12 వేల రూపాయలు ఇస్తానని అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు అందాల పోటీలకు డబ్బులు యానించి వచ్చాయని సరోజినీ అన్నారుతక్షణమే హైదరాబాద్లో నిర్వహించే మహిళలను కించపరిచే విధంగా ఉన్న అందాల పోటీలను రద్దు చేయకపోతే ప్రజా పోరాటాలకు గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు.

# ఘనంగా నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు



చౌటుప్పల్ ఏప్రిల్ 20 (నగర నిజం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75 వ పుట్టినరోజు సందర్భంగా చౌటుప్పల మున్సిపల్ స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నారా చంద్రబాబునాయుడు పేరున ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది.అనంతరము చౌటుప్పల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేకును కట్ చేయడం జరిగినది.ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడు, ముందు చూపున నాయకుడు, ప్రజల కోసం, ప్రజల అభివృద్ధి కోసం, నిరంతరం పనిచేసే మహెూన్నత వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు.ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉన్నటువంటి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా తయారు చేశారని ఆరోపించినారు.హైటెక్ సిటీ, విమానాశ్రయం. ఔటర్ రింగ్ రోడ్, సైబరాబాద్, ఐటి రంగాన్ని అభివృద్ధిలో కితీసుకొచ్చినటువంటి ఘనత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి వర్గాల వెంకటేష్ గౌడ్,చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, కార్యదర్శి చిలువేరు రాజు, మండల కార్యదర్శి తడక కోటేష్, మండల రైతు అధ్యక్షులు ముత్యాల పాపిరెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి, పట్టణ ఉపాధ్యక్షులు గోషిక పాండు, తణుకునూరి శ్రీనివాస్ గౌడ్, నూనె వెంకటేశం, గుర్రం నరసింహ, యాట వెంకటేశం, కృష్ణ తేజ,నూనె లింగస్వామి, తీగుల ఐలయ్య, కోటేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై కేంద్రం కుట్రలను తిప్పి కొట్టాలి -గడ్డం శేఖర్ యాదవ్








- శంషాబాద్ (మం) లోని కాచారం, రాయన్నగూడ, ననాజీపూర్ గ్రామాల్లో జోరుగా జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం
- అంబేద్కర్ చిత్రపటాలతో పాటు రాజ్యాంగం పుస్తకాలతో గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించిన గడ్డం శేఖర్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నేత నరేందర్, సీనియర్ కాంగ్రెస్ నేతలు కొడిగంటి చంద్రారెడ్డి, నీరటి రాజు ముదిరాజ్

**అంబేద్కర్, మహాత్ముడి విగ్రహాలకు నివాళి అర్పించిన కాంగ్రెస్ నేతలు**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 20(నగరనిజం ప్రతినిధి):భారత రాజ్యాంగం పై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కుట్రలను ప్రజలే తిప్పి కొట్టాలని శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. రాజ్యాంగ సవరణ పేరిట నరేంద్ర మోడీ ప్రభుత్వం రిజర్వేషన్ల ఎత్తివేతకు కుట్రలు చేస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కాచారం, రాయన్నగూడ, ననాజీపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి పల్లి నరేందర్, మైలారం సులోచన, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నేతలు కొడిగంటి చంద్రారెడ్డి, నీరటి రాజు ముదిరాజ్ తదితర నేతలు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటాలతో పాటు రాజ్యాంగం కాపీలను చేతుల్లో పట్టుకుని నవ సత్యాగ్రహ అనే నినాదంతో ఆయా గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గూర్చి వారు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్.... నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న తప్పుడు విధానాల వల్ల రాజ్యాంగం ద్వారా సంక్రమించిన రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఫలితంగా పేద, బడుగు బలహీన వర్గాలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతున్నాయని చెప్పారు. అయితే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ పెత్తందారుల కోసం రాజ్యాంగ సవరణ పేరుతో కుట్రలు చేస్తోందని గడ్డం శేఖర్ యాదవ్ ఆరోపించారు. రాజ్యాంగ సవరణ పేరుతో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలతో రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**నల్లధనం వెలికితీతలో విఫలమైన మోడీ ప్రభుత్వం - రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్**

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో స్విస్ బ్యాంకుల్లో మూలుగుతున్న నల్లధనాన్ని వెలికి తీస్తానని ప్రకటించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 ఏళ్లు దాటినా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ విమర్శించారు. నల్లధనాన్ని వెలికి తీయకపోగా కుబేరులు దాచుకున్న నల్లధనాన్ని వైట్ మనీగా మార్చిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కిందని ఆయన విమర్శించారు. అధికారం లోకి రాగానే జన్ ధన్ పేరుతో ఖాతాలు ఓపెన్ చేయించిన మోడీ ప్రభుత్వం వారి ఖాతాల్లో డబ్బులు వేస్తామని ఇప్పటివరకు నయా పైసా జమ చేయలేదని జెల్లపల్లి నరేందర్ ధ్వజమెత్తారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కులాలు మతాల మధ్యన చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడమే బీజేపీ లక్ష్యమని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది నిరుపేదల కడుపు నింపిందని, నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ ఊసే లేదని నరేందర్ విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక ఖజానా దివాలా తీసినప్పటికీ ప్రజల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు దర్గ సత్తయ్య, మైలారం బిక్షపతి, జగన్నాథం, ఇస్తారి, కల్పన సీమారెడ్డి, నానాజీపూర్ రామస్వామి, సుకుమార్, సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండలం ఉపాధ్యక్షుడు బంగారం కుమార్, సలీం, బాబు, గణేష్, ఎస్ఎస్సి అధ్యక్షుడు నందు, రాజు గౌడ్, జంగయ్య, పాండు, జగదీష్ యాదవ్, వినోద్, చింటూ, శివ, అభిషేక్, పృధ్వి




# వ్యవసాయ మార్కెట్ నూతన డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్‌కు సన్మానం



చౌటుప్పల్ ఏప్రిల్ 20 (నగర నిజం) : చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో నూతనంగా డైరెక్టర్ గా నియమితులైన పబ్బు శ్రీకాంత్ గౌడ్ కి చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ పూలమాల వేసి శాలువా తో సత్కరించి అభినందించడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ పంతులు ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దండ అరుణ్ కుమార్ , అన్నెమోని గోవిందరాజు, మామిడి రాములు,మునుకుంట్ల జంగయ్య , జక్కర్తి శేఖర్ , మామిడి శివ కుమార్, మొగుదాల రాకేష్, అన్నెమోని శివాజీ, వర్కాల ప్రసాద్, బత్తుల వికాస్, సారథి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: ఏప్రిల్ 20, ( నగర నిజం ప్రతినిధి ): ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి పుష్ప దంపతుల కుమారుడు శ్రవణ్ కుమార్ అండ్ సాయి పరిమళ వివాహ వేడుక కార్యక్రమం గొల్లచర్ల క్రాస్ రోడ్ లోనీ శ్రీ సాయి గార్డెన్స్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారితో పాటు ఆశీర్వదించిన వారిలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బాణాల.లక్ష్మణ్,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాయల.కృష్ణవేణి, ఎదులాపురం పురపాలక కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి,సురేందర్ రెడ్డి,సతీష్,సత్తార్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతల సమావేశం



ఖమ్మం: ఏప్రిల్ 20, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా నేతల సమావేశంలో ఏప్రిల్ 27న వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయడం కోసం, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ జరిగింది.ఈ సమావేశంలో పాలేరు మాజీ శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు , అలాగే వివిధ నియోజకవర్గ ఇంచార్జులు పువ్వాడ అజయ్ కుమార్, సండ్ర వెంకట వీరయ్య, వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు, బానోత్ హరిప్రియ నాయక్, బానోత్ మదనలాల్,లింగాల కమల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాచిగూడ ఏసీపీ బాల గంగిరెడ్డిని సన్మానించిన శివసేన సుదర్శన్



హైదరాబాద్ ఏప్రిల్ 20 (నగరనిజం న్యూస్ ) కాచిగూడ ఏసీపీ శ్రీ బాల గంగిరెడ్డిని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి ఏ సుదర్శన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా శాలువా తో సత్కరించి చత్రపతి శివాజీ మహారాజ్ ప్రతిమను బహుకరించారు.ఈ కార్యక్రమం లో గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గౌట్ గణేష్ పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన బేతేలు సంఘ కాపరి ధీరజ్ డేనియల్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 నగర నిజం : జిల్లాలో ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా జిల్లాలోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రీస్తును ఆరాధించారు. వాక్యోపదేశాలు, బైబిల్ సూక్తులు విన్నారు. ముఖ్యంగా జిల్లాలో ప్రధాన చర్చిలలో జరిగిన ఏసు పునరుత్థాన కార్యక్రమంలో పాస్టర్లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రైస్తవులకు దైవ సందేశం ఇచ్చారు. అనంతరం ఒకరినొకరు ఈస్టర్ పర్వదినం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వికారాబాద్ పట్టణంలోని బేతేలు నగర్ లో బేతేలు ప్రార్థన మందిరంలో పాస్టర్ ధీరజ్ డానియల్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించుము అనే ఏసుక్రీస్తు సూక్తిని ఆయన వివరించారు. లోక రక్షకుడు, మన పాపాలను తన రక్తంతో కడిగారని , ఆ ఏసుప్రభు మరణించాక సమాధి చేసిన మూడు రోజుల అనంతరం మళ్లీ తిరిగి లేచాడని వివరించారు. దయామయుడు చల్లని చూపు ప్రజలపై ఉండాలని ప్రార్థించారు.మరణాన్ని జయించి తిరిగి సజీవుడైన దేవుడు, యుగయుగాలకు యేసయ్య సజీవుడై ఉంటాడన్నారు. క్రీస్తు సమాధి లో నుంచి లేచి వచ్చిన శుభవేళనే ఈస్టర్ పండుగగా జరుపుకుంటున్నామన్నారు. క్రీస్తు మన కోసం మరణి తిరిగి లేచాడన్నారు. ఆయన శాంతి, ప్రేమ, క్షమాపణ, కరుణ గుణాలను అనుసరిస్తూ వాటిని పాటిస్తూ సమాజంలో క్రీస్తును పోలి నడుచుకోవాలన్నారు. ప్రార్థనలకు హాజరైన మహిళలు యువతలు సంఘ పెద్దలు అందరూ భక్తి గీతాలు ఆలపించి యేసయ్యను స్తుతించారు. ఈస్టర్ అనంతరం చర్చిలలో ప్రేమ విందు ఏర్పాటు చేశారు.





# తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- టిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వహణ అధికారి కేటీఆర్.
- మొయినాబాద్ మండలం తాజా మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు కోట్ల నరోత్తం రెడ్డి
- వందలాది మందితో బీఆర్ఎస్ లో చేరిక.



మొయినాబాద్. మున్సిపాలిటీ ఏప్రిల్ 20 (నగర నిజం )తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విసిగి చెంది విమర్శలు చేస్తున్నారని ఇందుకు నిదర్శనం టిఆర్ఎస్ పార్టీ గెలుపు అని తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ కార్యనిర్వహణ అధికారి కేటీఆర్ అన్నారు. ఆదివారము రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మండల సర్పంచ్ల సంఘం తాజా మాజీ అధ్యక్షుడు కోట్ల నరోత్తం రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది కేటీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్తీక్ రెడ్డి కొంపల్లి వారి ఆధ్వర్యంలో కేటీఆర్ సమస్యలు టిఆర్ఎస్ లో చేరిన కోట్ల నరోత్తం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విసుగు చెందారని తెలిపారు టిఆర్ఎస్ పార్టీకి పునర్జీవం రానున్నదని ఆయన అన్నారు కెసిఆర్ ప్రజల పాలన ఎంతో బాగుండేదని తెలిపారు ప్రస్తుత కాలంలో ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని తెలిపారు ఇప్పటికైనా ప్రజలు గుర్తిరిగి రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోలేనందుకు కృషి చేద్దామని పేర్కొన్నారు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిఆర్ఎస్ పార్టీ గెలిపే ఖాయమని ఆయన బీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి, రవి యాదవ్ నారాయణ రెడ్డి మాణిక్ రెడ్డి జేవంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమంకు మండలంలోని ప్రజలు బంధుమిత్రులు అందరు రాగలరని ఆహ్వానిస్తున్న ఎంఈఓ అంజయ్య



(నగర నిజం )20 నగరనిజం రిపోర్ట్ శ్రీను: ఎంఈఓ అంజయ్య పదవి విరమణ కార్యక్రమం కు మండలంలోని వివిధ గ్రామాలప్రజలుబంధు మిత్రులు యువకులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొనగలరని అంజయ్య సార్ తెలిపడం జరిగింది అలాగే వారి మిత్రులు మాట్లాడుతూ ఏంతో మంది నిరుపేదలకు బడుగు బలహీన వర్గాలకు కష్టమొచ్చిన దగ్గరుండి సేవచేసిన గొప్ప మహనీయుడు యం ఈ ఓ అంజయ్య సార్ ఒక చిన్న నిరుపేద కుటుంబంలో పుట్టి ఒక ఉపద్యయునిగావిధులు నిర్వహించి ఎన్నో ఒడి దుడుకులను ఎదురుకొని కొంతమంది రాజకీయనాయకులు ఎన్నో కష్టాలు పెట్టిన అన్నింటికీ ఎదురు నిలబడి ఉద్యోగానికి ప్రతి రోజు వెళ్తు సైకిల్ పై వెళ్లిన సంఘటనలు చాలా వున్నాయి అలాంటి గొప్ప వ్యక్తి మన రాయికోడ్ మండలం లో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తుండగా ప్రభుత్వం ఆయన సేవలు గుర్తించి ప్రమోషన్ ద్వారా యం ఈ ఓ గా పోస్ట్ ఇవ్వటం జరిగింది అయన పడ్డ కష్టాలు ఒడి దుడుకులు అన్ని ఇన్ని కావు కావున ఒక నిరుపేద కుటుంబంలో నుండి వచ్చి ఎంఈఓ గా ప్రమోషన్ వచ్చిన 6 నెలల కాలంలో పదవి విరమణ 22.04.2025న కలదు కావున మండలం లోని అభిమానులు పెద్దలు యువకులు సోదరా సోదరి మనులు బంధుమిత్రులు శ్రేయభిలాషులు భారీగా హాజరు కాగలరని కోరుకుంటూ ఆహ్వానించువారు ఎంఈఓ అంజయ్య సార్ కార్యస్థలం పట్లోలా పంక్షన్ హాల్ జంగి చౌరస్తా

## సముద్రంలో ఈది తనదైన ముద్ర వేసిన సిద్ధార్థ బంగారు!

# వెస్సో ట్రస్ట్ సామాజిక సేవా సంస్థ హర్షం



హైదరాబాద్ ఏప్రిల్ 20 (నగర నిజం న్యూస్ ) గోవా కరెన్జెలెం బీచ్ లో జల క్రీడల జాతీయ సంస్థ నిర్వహించిన గోవా అక్వాటిక్ క్రౌన్ 2025 ఒక కి.మీ ఓపెన్ ఓషన్ పోటీలో దేశం నలుమూలల నుంచి పాల్గొన్న 159 మంది ఈతగాళ్లలో 9వ స్థానం సాధించి సిద్ధార్థ బంగారు(28) తన ప్రతిభను చాటడపట్ల వెస్సో ట్రస్ట్ సామాజిక సేవా సంస్థ హర్షం వ్యక్తం చేసింది. ఇంతకు ముందు 2024 డిసెంబరులో సిద్ధార్థ తన స్నేహితుడు రంజిత్‌తో కలిసి హిమాలయాల్లోని చంద్రశీల శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించాడు. 2022 ఆగస్టు 22న ప్రారంభమైన తన అఖిల భారత సైకిల్ యాత్రలో, 11 నెలల్లో సుమారు 11,000 కిలోమీటర్లు ఒంటరిగా ప్రయాణించి, దేశంలోని 29 రాష్ట్రాలను తిరిగి వచ్చిన సిద్ధార్థ, ఈ సాహస యాత్రతో అపారమైన శారీరక, మానసిక స్థైర్యాన్ని ప్రదర్శించాడు, యువతకు ఆదర్శ ప్రాయంగా నిలిచాడు.సముద్రం, రహదారులు, పర్వతాలు %-% ఇలా ఎక్కడైనా సిద్ధార్థ బంగారు అడుగు పెడితే అది యువతరానికి ఒక స్ఫూర్తిగా మారుతుంది.ఓయూ అనుబంధ కాలేజీలో ఎంబీఏ పూర్తి చేసిన సిద్ధార్థ ప్రస్తుతం కోపార్ట్ ఇండియా లో సీనియర్ బిజినెస్ అసోసియేట్ గా పని చేస్తున్నాడు.శేరిలింగంపల్లి సుదర్శన్ నగర్ కాలనీలో నివసిస్తున్న సిద్ధార్థ తల్లి సుమలత గృహిణి గాను, తండ్రి డాక్టర్ శ్రీనివాస్ బంగారు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గాను మరియు వెస్సో ట్రస్ట్ సామాజిక సేవా సంస్థలో సెక్రెటరీగాను తమ విధులు నిర్వహిస్తున్నారు.

# సిద్దేశ్వరకు ఎలాంటి ప్రాణ హాని జరిగిన కేంద్రం బాధ్యత వహించాలి

- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం తక్షణమే స్పందించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



హైదరాబాద్ ఏప్రిల్ 20 (నగర నిజం న్యూ స్)ఇరవై రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్ దీక్షపై కేంద్రం స్పందించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.సిద్దేశ్వర కు ఎలాంటి ప్రాణ హాని జరిగిన కేంద్రం బాధ్యత వహించాలన్నారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహా లో 9వ షెడ్యూల్లో చేర్చి బీసీ రిజర్వేషన్ల కు రాజ్యాంగ భద్రత కల్పించాలనే ప్రధాన డిమాండ్ తో బీసీ హిందూ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ గత 20 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం వారితో చర్చించి ఆయన దీక్షను విరమింప చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేడు ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును, రాష్ట్ర గవర్నర్ కూడా ఆమోదించి రాష్ట్రపతికి పంపించి వారం రోజులు గడుస్తుందని ఈ బిల్లుపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా విచారకరమన్నారు రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బిల్లుకు రాష్ట్ర బిజెపి మద్దతు తెలిపిందని, కానీ కేంద్ర బిజెపి మాత్రం రాష్ట్ర బిజెపి నిర్ణయానికి విరుద్ధంగా బీసీ బిల్లును ఆమోదించకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు బిజెపి పార్టీ ఒకే పార్టీ ఒకే విధానం ఉన్నట్లయితే ఇప్పటికైనా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీ ఉద్యమకారుడు, బీసీల డిమాండ్ల సాధన కోసం గత 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష దేశ రాజధాని ఢిల్లీలో చేస్తున్న కనీసం నిరాహార దీక్ష చేస్తున్న నాయకులతో చర్చించకపోవడం అత్యంత బాధాకరమన్నారు ఇప్పటికే నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం క్షీణించిందని, తక్షణమే కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సిద్దేశ్వర తో మాట్లాడి దీక్ష విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుందని, ఈ దశలో కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఆయనకు ప్రాణ అని కలిగే ప్రమాదం ఉందని శ్రీనివాస్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు బీసీ ఉద్యమకారుని ప్రాణాలకు హాని జరిగితే కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు రెండు రోజుల్లోనే సిద్దేశ్వర కు మద్దతుగా హైదరాబాదులో అఖిలపక్ష పార్టీలు, బీసీ సంఘాలు, కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి దేశవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుపై కేసు నమోదు చేయాలి

- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎమ్మెల్యే రోహిత్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- సిద్ధాంతపరంగా విమర్శలు చేసుకోవాలి కానీ ఇది సమంజసం కాదు..
- ఎదుటివారి మనోభావాలు దెబ్బతీసే విధంగా మైనంపల్లి రోహిత్ రావు వ్యాఖ్యలు







(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) ఏప్రిల్ 20. మెదక్ ప్రజల గౌరవాన్ని పెంచే విధంగా ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఉండాలి... కానీ అతని వ్యాఖ్యలు దిగజార్చి విధంగా ఉన్నాయి..మెదక్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి.ఈ నెల 17న మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అతని కేసు నమోదు చేయాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ , ఎమ్మెల్సి శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డినీ కలిసి పిర్యాదు చేశారు..అనంతరం బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించరు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.మెదక్ ప్రజల గౌరవాన్ని పెంచే విధంగా ఎమ్మెల్యే ప్రవర్తన ఉండాలీ కాని దిగజర్చే విధంగా ఉండొద్దన్నారు.14 సంవత్సరాల పోరాటం చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కేసీఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాల్సిన ఎమ్మెల్యే ఎదుటివారి మనోభావాలు దెబ్బతీసే విధంగా కుట్రపూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాలు చేసి ఎమ్మెల్యేనే అలాంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. సమాజానికి ఏమి మెసేజ్ పంపుతున్నారని ధ్వజమెత్తారు...పద్ధతి మార్చుకొని మెదక్ ను అభివృద్ధి చేయాలని కోరారు.మెదక్ నియోజకవర్గన్నీ అభివృద్ధి చేస్తామని ఎన్నో హామీలు ఇచ్చారనీ వాటిని నెరవేర్చి మెదక్ ను అభివృద్ధి పథంలో నడిపించాలనీ డిమాండ్ చేశారు.అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను అమలుపరచాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సందర్భంగా రకరకాల హామీలు ఇచ్చి కుట్రపూరితంగా మాట్లాడి ఇక్కడ ప్రజలతో ఓట్లు వేయించుకొని ఇక్కడి ప్రజలను మోసం చేశారన్నారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రామయంపేటలో బిఅర్ఎస్ పార్టీ శ్రేణులు ఫిర్యాదు చేస్తే ఇది మా పరిధిలోకి రాదంటూ ఆ ఫిర్యాదును రిజెక్ట్ చేయడం జరిగింది అన్నారు...అలాంటప్పుడు బిఅర్ఎస్ పార్టీ కార్యకర్త రవీందర్ రెడ్డి నీ పోలీసు స్టేషన్ తీసుకువచ్చి కొట్టి అతని ఫోన్ సీజ్ చేశారు ఇది ఎక్కడి న్యాయం అన్నారు.పోలీసులు ఈ కొట్టుడు సంస్కృతి ఏందన్నారు. తప్పు చేస్తే కేసు నమోదు చేయాలన్నారు. కానీ పోలీసుల పనితీరు ప్రభుత్వానికి ఒక న్యాయం ప్రతిపక్షాలకు ఒక న్యాయంల ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో చట్టం అందరికీ సమానమే అన్నారు..కానీ పోలీసుల తీరు ప్రజాస్వామయుతంగా లేదన్నారు పోలీసు చర్యల ద్వారా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను భయపడితే ఉపేక్షించేది లేదు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టీ కేసులు పెడితే మొదటగ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే మీద కేసు నమోదైన తర్వాత మా కార్యకర్తలను ముట్టుకోవాలన్నారు. మొదట మాట్లాడింది ఎమ్మెల్యే అని గుర్తు చేశారు. అతనిపైన చర్యలు తీసుకున్న తర్వాతనే కార్యకర్తలకు పైన చర్యలు తీసుకోవాలన్నారు.బిఆర్ఎస్ పార్టీకి జోలికి వస్తే ఊరుకునేది లేదు అన్నారు.ఒక్కసారి కేసీఆర్ పిలిపిస్తే వేలాదిగా కార్యకర్తలు తరలివస్తారన్నారు..మూడున్నర సంవత్సరాల పదవి కాలం ఉందని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి వాళ్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి ఒక న్యాయం ప్రతిపక్షాలకు ఒక న్యాయమని డిమాండ్ చేశారు..సిద్ధాంతపరంగా విమర్శలు చేసుకోవాలీ కాని ఇలా మాట్లాడటం సరికాదన్నారు.. ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలామంది ట్రోల్ చేశారని వాళ్లపైన ఎందుకు కేసు పెట్టలేదన్నారు.మంచినీళ్ల కోసం, కరెంటుకోసం రైతు భరోసాకోసం రాక రైతుల అవస్థలు పడుతున్నారు వాళ్ల గురించి ఆలోచించాలన్నారు. మెదక్ లో ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో వాళ్ల సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక మెదక్ నియోజకవర్గ ప్రజలు అవస్థలు పడుతున్నారనీ తెలిపారు. అలాంటిదితెలంగాణ గుండెలో నిలిచిన వ్యక్తి కేసీఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తావా మిమ్మల్ని ఇందుకేనా ఇక్కడ ప్రజలు గెలిపించింది విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు కిష్టయ్య, గౌస్, ప్రభు రెడ్డి,మాజీ సర్పంచ్లు లింగం. మేకల సాయిలు. యామ్ రెడ్డి. మైపాల్ రెడ్డి. మోహన్ నాయక్. ఎలక్షన్ రెడ్డి. గంజి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారుల కుటుంబాల అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు

- ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఢిల్లీ ఓబీసీ ఇన్చార్జ్ కర్రి వేణుమాధవ్
- ఘనంగా విజయనగరం జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బంగారు దేవుళ్ళు ప్రమాణ స్వీకార కార్యక్రమం
- పెద్ద ఎత్తున హాజరైన ఉత్తరాంధ్ర స్వర్ణకార సంఘం సభ్యులు మరియు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



విజయనగరం ఏప్రిల్ 20 ఆదివారం ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఢిల్లీ ఓబీసీ ఇన్చార్జి కర్రి వేణుమాధవ్ అధ్యక్షతన విజయనగరం జిల్లా స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడిగా బంగారు దేవుళ్ళు ప్రధాన కార్యదర్శిగా తోలేటి సంతోష్ కోశాధికారిగా మానేపల్లి ఆదినారాయణ మరియు కార్యవర్గం చే రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణుమాధవ్ ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక లక్ష అరవై రెండు వేలలి కుటుంబాల స్వర్ణకారుల కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సభలో ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఆయన బర్త్డే విషెస్ ఘనంగా చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి జిల్లాల మాజీ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి గోడి నరసింహ చారి , మాజీ జివిఎంసి కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ బోధిలపాటి ఉమామహేశ్వరావు , ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం కోశాధికారి ముసినాడ సాగర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కి కొండబాబు, శ్రీకాకుళం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సింహాద్రి ధనుంజయ , విజయనగరం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కిల్లంపల్లి ఆచారి, విజయనగరం కార్పొరేటర్ మారోజు శ్రీను , సాలూరు జిల్లా పెద్దలు పట్నాల ఈశ్వరరావు, విశాఖ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు డొంక నానాజీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు వెదురుపర్తి బాబి విజయనగరం జిల్లా బిజెపి అధ్యక్షులు రమేష్ వర్మ, విజయనగరం జిల్లా జనసేన పార్టీ నాయకులు గురాణ ఐలు ,విజయనగరం విజయనగరం పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు లక్కోజు శేఖర్, కందికుప్పచిన బాబు, వ్యాపారవేత్త కామాక్షి దేవాలయం కమిటీ చైర్మన్ అప్పల భక్తుల సోమరాజు , బొబ్బిలి పట్నాల గోవింద ,స్వర్ణకార సంఘం నాయకులు రాజాం ముగుడ శ్రీను విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు టేకి సత్యనారాయణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంక్షేమ ఉద్యోగ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు అప్పలభక్తుల నరసింహ రాజు గారు కాకినాడ ఉమామహేశ్వరరావు గారు ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కుప్పిలి నాగేశ్వరరావు , పెదగాడ శివప్రసాద్, బంగారు సురేష్ ,సత్య కామేష్ తదితరులు పాల్గొన్నారు

# యేసుక్రీస్తూ బోధనలను ప్రతి ఒక్కరూ అనుసరించాలి

- ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ ఆరాధించాలి
- పరిశుద్ధ గ్రంథం బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుంది
- కుర్మిద్ద ఎంబి కర్మెల్ చర్చ్ పాస్టర్ కె.దినాకర్
- కుర్మిద్దలో నిరాడంబరంగా ఈస్టర్ వేడుకలు





ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20 (నగరనిజం) :ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ ఆరాధించాలని పాస్టర్ కె.దినాకర్ అన్నారు. యేసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద ఎంబి కర్మెల్ ప్రార్ధన మందిరంలో ఈస్టర్ పండుగ సందర్భంగా స్థానిక సంఘ పాస్టర్ కె.దినాకర్ ఆధ్వర్యంలో ప్రార్ధనలతో, సంకీర్తనలతో చర్చ్ మారుమోగింది. ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఉదయం తెల్లవారుజామునే సిలువ గుట్టకు వెళ్లి పాటలు, ప్రార్ధనలతో ఏసుక్రీస్తును ఆరాధించారు. అనంతరం సంఘ దేవాలయంలో సంఘస్థులు ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కె. దినాకర్ మాట్లాడుతూ... మానవాళి పాపముల నిమిత్తం మరణించిన మూడవ రోజున మృత్యుంజయుడై లేచిన రోజునే ఈస్టర్ వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. గుడ్ ఫ్రైడే రోజున ఏసుక్రీస్తు సిలువపై ప్రాణత్యాగం చేసి మూడవ రోజైన ఆదివారం పునరుత్థానుడై సజివుడుగా మృత్యువును గెలిచి తిరిగి లేచాడని చెప్పారు. ఏసుక్రీస్తు మరణాన్ని గెలిచి తిరిగి లేచినందున వలన మానవాళి పాపముల నుండి వారిని విడిపించే రక్షకుడిగా ఉన్నాడన్నారు. ప్రేమ, సహనం శాంతిని పంచిన కరుణామయుడు ఏసుప్రభువు అని, ఆయన ప్రేమా స్వరూపుడని తెలిపారు. సమస్త మానవాళికి ఏసుక్రీస్తు సర్వలోక రక్షకుడని కొనియాడారు. సర్వమానవాలి మనుగడ కోసం ఏసుక్రీస్తును ఆదర్శంగా తీసుకొని ఏసుక్రీస్తు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ నమ్ముకొని యేసును ఆరాధించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఏసు ప్రభువు చూపిన మార్గంలో నడుస్తూ ఇతరుల పట్ల క్షమాగుణం, పరోపకారం, ప్రేమ, దయ కలిగి ఉండాలన్నారు. ఏసుక్రీస్తు పునరుత్థానమే లోకానికి మహా గొప్ప దినం అన్నారు. పరిశుద్ధ గ్రంథం బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుందన్నారు. పాపక్షమాపణ కోసమే ఏసుక్రీస్తు సిలువ మరణం పొందారని కొనియాడారు. సమాజంలో శాంతిని సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పేందుకు ఏసుక్రీస్తు అనుసరించిన నిన్ను వలే నీ పొరుగువాన్ని ప్రేమించు అనే బోధనలు మానవులంధరూ అనుసరించదగినవన్నారు. ఏసుక్రీస్తును సిలువకు వేసిన బటులను సైతం ఆయన క్షమించచాడని, ఆలాంటి త్యాగ మూర్తిని స్మరించుకోవడం శ్రేయస్సుకరం అన్నారు. ప్రతి రోజు బైబిల్ చదవడం ద్వారా సమాజంలో ఎలా బ్రతకాలో నేర్పిస్తుందన్నారు. అనంతరం ప్రతి ఒక్కరికీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంఘంలో సహపంక్తి భోజనాలు చేశారు. ఈస్టర్ వేడుకల్లో సంఘస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి భ్రమరాంబ- మల్లికార్జున స్వామి నంది, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహం, శిఖర ప్రతిష్ట మహొత్సవం



(నగర నిజం )20 ఏప్రిల్ నగర నిజం రిపోర్టర్, శ్రీను యూసుఫ్పూర్, మం।।ఎ రాయికోడ్, జిల్లా, సంగారెడ్డి. బిచ్కుంద గురు సోమయప్ప స్వామి ఆధ్వర్యంలో మండలం లోని యూసుఫ్ పూర్ గ్రామం లో నూతనంగా నిర్మించిన ఆలయం లో విగ్రహ ప్రతిష్ఠ మహొత్సవ వేడుకలు జరుపనున్నట్లు నిర్వాహకులు మాలిపట్లోళ్ల సంగారెడ్డి తెలిపారు. మూడు రోజుల పాటు ఆలయ ప్రాంగణం లో అధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయాన్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తీర్థ ప్రసాదలు స్వికరించాలని కోరారు.కార్యక్రమాల వివరాలు..తేది. 21-4-2025 న గణపతి పూజా. స్వస్తి పుణ్యహ వాచనము, అంకురార్పరం, ఋత్వికరణం, నాంది సమారాధన, పంచగవ్రప్,ప్రధాన కలశస్థాపన, మంటపారాధన, మహా మంగళ హారతివిగ్రహా లకు ఆవాహిత దేవత హవనం జలాధివాసం.మహామంగళ హారతి తీర్థప్రసాద వితరణలు ఉంటాయి.22-4-2025 న మండపారాధన,స్థాపిత దేవత హవనములు, ధాన్యాది వాసమ, మంగళహరతి, శయ్యదివాసము, రాజోపచారములు, నిద్ర కలశ స్థాపన, హారతి తీర్థప్రసాద వితరణ చేస్తారన్నారు.23-4-2025 బుధవారం రోజు మండపారాధన జయాది హెూమం, పితాస్కారం. గర్త వ్యాసంమ్ దాదుత్యాసం దాతుస్కము శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య. మహాస్వామిజీ గారి అమృత హస్తమూలచే యా%శీ%త్ర.ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట కళ్యాణ్సము. స్వామివారికి అలంకరణ.బలిహరణం. ధర్మం, మంగళహారతి. తీర్థ ప్రసాద. వితరణ మహా అన్నదాన కార్యక్రమం జరుగును. కావున సమస్త భక్తులందరూ కూడా ఈ మహొత ర మైన, కార్యక్రమంలో తమవంతు తన. మన. ధన.రూపకంగా సమర్పించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు,వైదిక నిర్వహణసస్థాన్ మఠం బిచ్కుంద,ఆశ్రమ అర్చక బృందం. శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ స్వామి, శ్రీ సద్గురు బందయప్ప స్వామి, శ్రీ సద్గురు వీరేశ్వర శివాచర్య మహాస్వామిజి స్వామి ధనశ్రీ వారు ముఖ్య అతిధిగా విచ్చేయనున్నారు. పూర్తి వివరాలకు నిర్వాహకులు మాలిపట్ల సంగారెడ్డి పటేల్ 995194 32636 సంప్రదించాలని కోరారు.

# పిడుగుపాటుకు 25 గొర్రెలు మృతి

## ప్రభుత్వపరంగా ఆదుకుంటామని బాధితులకు హామీ- ఎమ్మెల్యే మేఘ రెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 21 గోపాల్పేట మండలం లక్ష్మీదేవిపల్లి, చాకలి పల్లి గ్రామాలలో ఆదివారం నాడు సాయంత్రం సమయంలో ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో వర్షం కురిసింది.ఈ క్రమంలో పడ్డ పిడుగుపాటుకు లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన విశ్వనాథం, చాకలిపల్లి గ్రామం బోయ రాములు కు చెందిన 25 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయివిషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వెంటనే జిల్లా పశుసంవర్ధ క శాఖ అధికారితో, మండల తాసిల్దార్ తో మాట్లాడారు.సంఘటన స్థలాన్ని సందర్శించి నష్టపోయిన ఆ గొర్రెల కాపరుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

# జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన గద్వాల్ జిల్లా విద్యార్థి



గద్వాల జిల్లా: నగర నిజం ఏప్రిల్ 21 గద్వాలజాతీయ స్థాయిలో ఇంజనీరింగ్ చదివేందుకు ఎన్ఐటీలో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ మెయిన్స్ పరీక్షలో జోగులాంబ గద్వాల్ జిల్లా కు చెందిన విద్యార్థి అక్షర సత్తా చాటింది.ఉత్తమ ర్యాంకుతో ప్రతిభ చూపింది.గద్వాల మండలం శెట్టి ఆత్మకూరు గ్రామానికి చెందిన రామ్ మోహన్ రెడ్డి,సంధ్య దంపతుల కుమార్తె అక్షర జేఈఈ మెయిన్స్ ఓపెన్ కేటగిరి ఆలిండియా స్థాయిలో 100కు 99.90 శాతం మార్కులతో 1646 ర్యాంకు సాధించింది.మరియు ఈడబ్ల్యూఎస్ క్యాటగిరి ఆలిండియా స్థాయిలో 135 ర్యాంకు సాధించి ఐఐటి అడ్వాన్స్ కు అర్హత పొందింది. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో విద్యార్థి మరెన్నో ఉన్నత స్థానానికి వెళ్లాలని శుభాకాంక్షలు తెలిపిన స్థానికులు కోరుకుంటూ, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# లవకుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వైస్ చైర్మన్‌గా నంబూరి విజయ శ్రీ చౌదరి



హస్తినపురం/ నగర నిజం: లవకుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ జాతీయ వైస్ చైర్మన్‌గా నంబూరి విజయ శ్రీ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ బాధ్యతను అప్పగించిన అయోధ్య రామ జన్మభూమి తీర్థక్షేత్ర వ్యవస్థాపకులు మహారాజ్ మహేందర్ దాస్, సి. చంద్రశేఖర్, జి. శ్యాం ప్రసాద్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.శ్రీరాముడి సేవల కోసం ఈ అవకాశం కలగడం తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. ట్రస్ట్ అభివృద్ధికి కృషి చేస్తానని, అన్ని కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నేషనల్ ఫౌండర్స్ మహంతి నిత్య గోపాల్ దాస్ మహారాజ్, కమల్ నైయన్ దాస్‌లకు పాదాభివందనం తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



రంగారెడ్డి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 21 కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ.కార్యకర్త కూరాకుల ఆంజనేయులు (అంజి) ఆహ్వానం మేరకు ఆదివారం నాడు వివాహంలో వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎం.ఏ. అజీజ్ మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి. ఆరిఫ్, గ్రామ మాజీ అధ్యక్షులు ఎండి అబ్బాస్, నాయకులు చింతకాయల లక్ష్మణ్, పులిజాల విష్ణు, గ్రామస్తులు కల్వకోలు శ్రీని వాసులు, ఎం. ఏ.రషీద్,దుల్ల శ్రీశైలం, ఎం . డి.రిజ్వాన్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆందోల్ నియోజకవర్గ స్థాయి బేడా బుడగ జంగాల ఆత్మీయ సమావేశం సంగారెడ్డిలోని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



మెదక్ బ్యూరో/నగర నిజం: సంగారెడ్డి:సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో బాధ్యతగా స్వీకరించి ఏక సభ్య కమిషన్ ను ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలను, వివిధ సంఘాల వినతులను స్వీకరించి 2011 జనాభా లెక్కల ప్రకారం గా రూపొందించిన ఎంపరికల్ డేటా ఆధారంగా జనాభా, అక్షరాస్యత, వృత్తి, ఉపాధి, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎస్సీ వర్గీకరణ ను గ్రూప్ - 1,2,3 తరగతులుగా వర్గీకరణ చేసి రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ. 2011 భారత ప్రభుత్వం విడుదల చేసిన జనాభా లెక్కల ప్రకారం గా తెలంగాణ రాష్ట్రంలోని 59 ఎస్సీ కులాల జనాభా 52 లక్షల 17 వేల 768 మంది గా ఏకసభ్య కమిషన్ నిర్ధారించింది. అందులో భాగంగా గ్రూపు - 1 లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గుర్తించింది . 15 కులాల జనాభా 1, 71, 625 గా (3.288 %) నిర్ధారించింది. వారందరి జనాభా దమాష ప్రకారంగా రావాల్సిన రిజర్వేషన్ 0.4 శాతం . ప్రభుత్వం అత్యంత వెనుకబడిన 15 కులాలకు విద్యా, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్లో ప్రోత్సాహం అందించేలా వారికి 0.6 శాతం ను అదనంగా జోడించి మొత్తం 1 శాతం రిజర్వేషన్ ను అమలు చేస్తున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. విద్యా, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో అత్యంత వెనుకబాటుకు గురైన బేడ బుడగ జంగాల (జనాభా 1లక్ష 11,710) , (2.141 శాతం) ను గ్రూపు - 1 లో చేర్చడం జరిగిందన్నారు. బేడ బుడగ జంగాల కులాలకు విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలు పెరుగుతాయన్నారు. ఎస్సీ వర్గీకరణలో బేడ బుడగ జంగాల కులాలకు చెందిన వారు విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రభుత్వం కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు . సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ ఫలాలను బేడ బుడగజంగాలు అందిపుచ్చుకోవాలని ఈ సమావేశంలో పాల్గొన్న వారందరికీ అవగాహన కల్పించారు. ఎస్సీ వర్గీకరణ ను సామాన్య ప్రజలకు అర్థం అయ్యేలా మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న బేడ బుడగ జంగాల ప్రతినిధులు ఎస్సీ వర్గీకరణలో బుడగజంగాలను గ్రూపు - లో చేర్చినందుకు కృషిచేసిన మంత్రి దామోద రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జి. మల్లేశం, %ూజ% 57 కులాల అధ్యక్షులు బైరి వెంకటేష్, సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంజయ్య, మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, ఆందోల్ నియోజకవర్గం ముఖ్య నాయకులు సురేందర్ గౌడ్, కిషన్, గోవర్ధన్, తదితరులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# భూ భారతితో భూములకు భరోసా

- అవగాహన సదస్సులలో కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ బ్యూరో /నగర నిజం,: 20 ఏప్రిల్ 2025రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంతో భూములకు భరోసా లభిస్తుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రాలలో భూభారతి నూతన చట్టంపై రైతులకు ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ భూభారతి చట్టం గురించి క్షుణ్ణంగా వివరిస్తూ కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు. భూభారతి చట్టం- 2025పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో భూ సమస్యలకు వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ , ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ ఇతర జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ధరణి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా

## ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తుంది :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



మెదక్ బ్యూరో /నగర నిజం, 20 ఏప్రిల్ 2025 ఆదివారం కుల్చారం మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఆర్టీవో మహిపాల్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూభారతి చట్టంపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి భూభారతి చట్టం సందేశం రైతులకు వినిపించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు.నూతన భూ చట్టం తో భూ సమస్యలు పరిష్కారంలికాబోతున్నాయనిరైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు.రైతులు, భూ యజమానులు భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చున్నారు. మెదక్ జిల్లా కుల్చారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు, భూయజమానులు అడిగిన ప్రశ్నలకు భూభారతి చట్టం ద్వారా వాటికి ఉన్న పరిష్కారాలను తెలియజేస్తూ ఆర్డీవో మహిపాల్ రెడ్డి సమాధానాలిచ్చారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో చదివి వినిపించారు. చట్టంలోని వివరాలను తెలియజేసే కరపత్రాలను రైతులు, భూ యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గఫర్, డీఈఓ రాధా కిషన్, వ్యవసాయ శాఖ అధికారి పుణ్యావతి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ జైమాతాది టూర్స్ అండ్ ట్రావెల్స్ ద్వారా మంచి ప్యాకేజ్‌తో కాశి గుజరాత్ యాత్ర






తిరుమలగిరి/నగర నిజం : ప్రతి హిందువు తన జీవితకాలంలో ఒక్కసారైనా పవిత్ర గంగానది (ఉత్తర వాహిని) లో స్నానమాచరించి శ్రీ కాశీ విశ్వనాథుని దర్శించుకోవాలని కోరుకుంటారు. అటువంటి వారి కోసం శ్రీ జైమాతాది టూర్స్ అండ్ ట్రావెల్స్ ద్వారా ప్రతి రెండు నెలలకు ఒకసారి కాశీయాత్ర నిర్వహించబడుతుంది. దాంతోపాటు గుజరాత్ టూర్ కూడా ఉంటుందని ట్రావెల్స్ నిర్వాహకులు పనకంటి రాజ్ మోహన్ పంతులుగారు తెలిపారు. ప్రతి సంవత్సరంలో మొత్తం 6 ట్రిప్పులు ప్లాన్ చేశామని పిల్లలు, వృద్ధులు, దంపతులు, పునీతులు అందరు కూడా యాత్రలో పాల్గొనవచ్చని చాలామంది వృద్ధులు, మహిళలు ఎంత ఉత్సాహంగా 9 నిద్రలు కాశీలో చేయాలని కోరుకుంటారని అన్నారు. కాని పిల్లలకు సమయం లేక వారి కోరికను తీర్చుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. అలాంటి వారికి మా ట్రావెల్స్ ద్వారా చక్కగా యాత్ర జరిపించి క్షేమంగా తిరిగి చేరుస్తామని చెప్పారు.3 టైర్ ఎ.సి. రైలు ప్రయాణం, ఎ.సి. బస్సులు, నాన్. ఎ.సి. హోటల్ రూములో వసతి (షేరింగ్ పద్ధతిలో) మన తెలుగువారి శుద్ధ శాఖాహార భోజనం అవసరమైన చోట బ్రాహ్మణులను గైడును అరేంజ్ చేయగలుగుతామని అన్నారు. మేము స్వయంగా దగ్గరుండి అన్ని మందిరాలు దర్శింపచేస్తామని పితృకార్యాలు, రుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం వేణి దానం (ప్రయాగ్ రాజ్) మొదలగు పూజలకు మన తెలుగు బ్రాహ్మణులను అరేంజ్ చేస్తామని తెలిపారు.గడచిన 4 సంవత్సరాల కాలంలో దాదాపు 1350 మందికి యాత్ర జరిపించి క్షేమంగా ఇల్లు చేర్చామని అన్నారు . ఒకవేళ మీ వద్ద కనీసం 20 మంది ఉన్నచో మేము మీ కొరకు ప్రత్యేకంగా గ్రూప్ టూర్ అరేంజ్ చేయగలమని తెలిపారు. కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ మరిన్ని వివరాల కొరకు 9493641956 నెంబర్ కి సంప్రదించాల్సిందిగా కోరారు. జై మాతాదీ టూర్స్ అండ్ ట్రావెల్స్ ద్వారా మాకు చాలా విషయాలు తలుసాయని , చక్కగా అన్ని మందిరాలు దర్శించుకున్నామని భోజనము చాలా బాగుందని ఎంతో కేరింగ్ గా చూసుకున్నారని టూర్ కి వెళ్లిన భక్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# కావేరి స్టీల్ ఫ్యాక్టరీ నుండి వెలువడే విషవాయు నుండి కాపాడండి: ప్రజలు ప్రజా సంఘాలు

- విష వాయువులతో ప్రజలు రోగాల బారిన పడుతు మరణించిన ఘటనలు చాలా ఉన్నాయి.
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు తరచూ ఇన్స్పెక్షన్ నిర్వహించాలి: ప్రజా సంఘాలు .




మెదక్ బ్యూరో /నగర నిజం జిల్లా: చిన్నశంకరంపేట: మండలం ఖాజాపూర్ గ్రామంలోని కావేరి స్టీల్ ఫ్యాక్టరీ నుండి వెలుపడే విష వాయువుల వలన గ్రామంలో వాతావరణ కలుషితమై జనజీవనానికి తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు తమ గ్రామంలో ఈ ఫ్యాక్టరీ వలన వెలుపడే విషవాయువు వలన పంటలు పండడం లేదని పశువులు గడ్డి తినడం లేదని భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని తీవ్ర ఆవేదన చెందారు తమ గ్రామంలో పుట్టబోయే బిడ్డలు వికలాంగుల పుట్టడం జరుగుతుందని ఆవేదన చెందారు తమ గోడును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోని న్యాయం చేయాలని కోరుచున్నారు.

# దాబాలపై ఆకస్మిక తనిఖీలు చేసిన నార్కోటిక్ డాగ్



**మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్: లో గల దాబాలపై ఆకస్మిక తనిఖీలు నార్కోటిక్ డాగ్ సహాయంతో క్యూఆర్‌టి సిబ్బందితో కలిసి నిర్వహించడం జరిగింది అని తూప్రాన్ ఎస్ఐ శివానందం ప్రకటనలో తెలిపారు.**

# స్లాట్ విధానం వద్దు... పాత పద్ధతి ముద్దు -శంషాబాద్ డాక్యుమెంట్ రైటర్లు-

- స్లాట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్ల ధర్నా
- పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్










రాజేంద్రనగర్, ఏప్రిల్ 20(నగరనిజం ప్రతినిధి):తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్లాట్ల రిజిస్ట్రేషన్ కోసం నూతనంగా తీసుకొచ్చిన స్లాట్ బుకింగ్ విధానంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. స్లాట్ బుకింగ్ విధానం వల్ల సర్వర్లు మొరాయిస్తుండడం....20 నిమిషాల పనికి గంటల వ్యవధి సమయం పడుతుండడంతో అందరూ స్లాట్ బుకింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు.మరోవైపు తమ పొట్ట కొట్టే స్లాట్ బుకింగ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డాక్యుమెంట్ రైటర్లు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న విధానంతోఒక్కో డాక్యుమెంట్ రైటర్ వద్ద కనీసం ఐదుగురు నిరుద్యోగులకు జీవనోపాధి లభిస్తోందని, ప్రభుత్వం తీసుకొచ్చిన స్లాట్ విధానం వల్ల వీరందరి పొట్ట కొట్టినట్లు అవుతుందని డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూముల క్రయవిక్రయాలకు సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ధరణి స్థానంలో భూ భారతి ని తీసుకొచ్చిన ప్రభుత్వం... తాజాగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్లాట్ల రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుకింగ్ విధానానికి శ్రీకారం చుట్టింది. స్లాట్ బుకింగ్ విధానం ద్వారా ప్లాట్ల రిజిస్ట్రేషన్ త్వరితగతిలో పూర్తవుతుందని ప్రభుత్వం ఈ విధానాన్ని అమలులోకి తెచ్చింది. అయితే ఈ విధానంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి రావడంతో సర్వర్లు మొరాయిస్తున్నాయి. 10, 20 నిమిషాల్లో పూర్తయ్యే డాక్యుమెంట్ కోసం ఇప్పుడు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు స్లాట్ బుకింగ్ విధానం వల్ల డాక్యుమెంట్ రైటర్ల భవిష్యత్తు ఆగమ్య గోచరంగా తయారైంది. ఒకరకంగా ఈ విధానం అమల్లోకి రావడంతో డాక్యుమెంట్ రైటర్ల వద్ద జీవనోపాధి పొందుతున్న నిరుద్యోగుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైంది. ఈ నేపథ్యంలో స్లాట్ బుకింగ్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించాలని డాక్యుమెంట్ రైటర్లతో పాటు స్థానిక ప్రజలుప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ డాక్యుమెంట్ రైటర్లు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. స్లాట్ బుకింగ్ వద్దు.... పాత పద్ధతే ముద్దు అంటూ వారు నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకొని స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దుచేసి యధావిధిగా పాత పద్ధతి లోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించాలని శంషాబాద్ డాక్యుమెంట్ రైటర్లు మంచర్ల శ్రీనివాస్, పిట్టల సుధాకర్, మన్నె సంతోష్ కుమార్, రాజు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు విజ్ఞప్తి చేశారు. స్లాట్ బుకింగ్ విధానం వల్ల డాక్యుమెంట్ రైటర్ల వద్ద పనిచేస్తున్న నిరుద్యోగుల బతుకులు రోడ్డున పడతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు

- ముఖ్య అధితులుగాఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,
- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,
- ఎం పి కొండా విశ్వశ్వర్ రెడ్డి,
- మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి....
- రాష్ట్ర వైశ్య సంఘం చైర్మన్ కల్వ సుజాత









నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 20:వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన రథోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఈ రథోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎంపి కొండా విశ్వశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, రాష్ట్ర వైశ్య సంఘం చైర్మన్ కల్వ సుజాత హాజరై పూజలు నిర్వహించి ప్రత్యేక హారతి ఇచ్చి రథోత్సవ వేడుకలను ప్రారంభించారు.ఈ రథోత్సవ వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ జాతర ఉత్సవాలను తిలకించడానికి తాండూరుతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన భక్తులు వేలాదిగా తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు, అధి కారులు, వేలాదిగా భక్తులు, ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొని ప్రధాన ఘట్టమైన రథోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

నగరనిజం

21 సోమవారం,ఏప్రిల్,2025

# ఎరుపెక్కిన శంషాబాద్

- శంషాబాద్ వేదికగా నేటి నుండి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు
- మహాసభలకు ముస్తాబైన శంషాబాద్
- మహాసభకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ
- కామ్రేడ్లు పాలమాకుల
- జంగయ్య, పానుగంటి పర్వతాలు, నర్రా గిరి పర్యవేక్షణలో మహాసభ కోసం విస్తృత ఏర్పాట్లు









రాజేంద్రనగర్, ఏప్రిల్ 20(నగరనిజం ప్రతినిధి):భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా నేటి నుండి రెండు రోజుల రాష్ట్ర మహాసభల కోసం రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ ముస్తాబయింది. ఏప్రిల్ 21, 22 తేదీల్లో శంషాబాద్ లోని ఎంఎంఆర్ గార్డెన్ వేదికగా రెండు రోజులపాటు జరగనున్న మహాసభల కోసం సీపీఐ నేతలు విస్తృత ఏర్పాట్లు చేశారు. మహాసభలను పురస్కరించుకొని శంషాబాద్ లోని ప్రధాన మార్గాలను ఎర్రజెండాలు, ఫ్లెక్సీలు, స్వాగత తోరణాలతో ముస్తాబు చేశారు.రాష్ట్ర మహాసభలకు సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని ఎంఎంఆర్ గార్డెన్ వేదికగా సోమవారం నుండి రెండు రోజులపాటు రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంఘం 4 వ మహాసభలు జరగనున్నాయి. భవన నిర్మాణ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఈ మహాసభ చర్చించనుంది. భవన నిర్మాణ రంగంలో కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, ప్రధానంగా ఇతర రాష్ట్రాల నుండి బతుకుదెరువు కోసం వస్తున్న వలస కార్మికులు అడుగడుగునా శ్రమ దోపిడీకి గురవుతున్నారని పాలమాకుల జంగయ్య, పానుగంటి పర్వతాలు, నర్రాగిరి తదితర నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అడ్డా కూలీలుగా పని చేస్తున్న కార్మికుల జీవితం దుర్భరంగా మారుతోందని, అడ్డాల వద్ద కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కరువవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణాల్లో ఐదు రూపాయలకే భోజనం సదుపాయాన్ని అమలు చేస్తున్న పాలకులు.... గ్రామీణ ప్రాంతాల్లో అడ్డా కార్మికుల కోసం ఎలాంటి సదుపాయాలు కల్పించలేకపోతున్నారని వారు మండిపడుతున్నారు. మరోవైపు భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు, వలస కార్మికులు అనుకోని పరిస్థితుల్లో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలను పట్టించుకునే నాధుడు కరువయ్యారని పాలమాకుల జంగయ్య, పానుగంటి పర్వతాలు, నర్రాగిరి వాపోయారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ వేదికగా సోమవారం నుండి రెండు రోజులపాటు జరగనున్న తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ మహాసభల సందర్భంగా భవన నిర్మాణ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గూర్చి ప్రస్తావించడం జరుగుతుందని వారు వెల్లడించారు. భవన నిర్మాణ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ఈ మహాసభలు దిక్సూచి కానున్నాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 21,22 తేదీల్లో రెండు రోజుల పాటు జరగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వారు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.



# జై భవాని పబ్జి నాన్ వెజ్ మార్ట్ ఘనంగా ప్రారంభోత్సవం



హయత్ నగర్ / నగరనిజం: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు రోడ్, భారత్ పెట్రోలియం ఎదుట డబుల్ బెడ్ రూమ్ సమీపంలో శివరాం, సందీప్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన జై భవాని పబ్జి నాన్ వెజ్ మార్ట్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఓబీసీ జాతీయ కమిషన్ సభ్యులు తలోజు ఆచారి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్థానిక యువకులు స్వయం ప్రేరణతో ముందుకొచ్చి వ్యాపార రంగంలో అడుగుపెడతుండటం హర్షణీయమన్నారు. ఈ మార్ట్ ఏర్పాటు వల్ల చుట్టు ప్రక్కన కాలనీలకు చెందిన ప్రజలకు నాణ్యమైన నాన్ వెజ్ ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత తమ ప్రతిభను వినియోగించుకుని అభివృద్ధి బాటలో సాగాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు శివరాం, సందీప్ మాట్లాడుతూ... ప్రజలకు తాజా మరియు నాణ్యమైన మాంసాహార పదార్థాలను సరసమైన ధరలకు అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. శుభవారాల్లో ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారుల విశ్వాసం మీదే తమ వ్యాపారం నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శుభోదయం కాలనీ అధ్యక్షులు ఇట్టగోని నరసింహ, అరుణ్, బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్, నాగయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. పలువురు యువకులు, ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై నూతనంగా ప్రారంభమైన మార్ట్‌ను సందర్శించి అభినందనలు తెలిపారు.




# ముస్కు అంజిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చిలుక ఉపేందర్ రెడ్డి



ఆర్కేపురం ,నగర నిజం : ప్రతినిధి, ఆర్కే పురం డివిజన్ పరిధిలోని చిత్రా లేవుట్ కాలనీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ ఎన్నో కార్యక్రమాలు చేసినటువంటి మన హృదయ నేత, పది మందికి ఉపయోగపడే మనిషి మన ఆపద్బాంధవుడు ఫౌండర్ ప్రెసిడెంట్ చిత్రా లేవుట్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ ముస్కు అంజిరెడ్డి గారి 68వ జన్మదినం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పిట్ట హరినాథ్ రెడ్డి, లింగ స్వామి గౌడ్, శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం డైరెక్టర్ పగడాల శ్రీశైలం, అల్లేటి కిరణ్ కుమార్, పెద్దవూర సైదులు, వినయ్, బొడ్డుపల్లి నగేష్, శశి యాదవ్, సంతోష్, విప్లవ్ రెడ్డి, కాళిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కుంచా సునీల్ గౌడ్ జన్మదిన వేడుకలు



హయత్‌నగర్ / నగరనిజం: బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కుంచా సునీల్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. హయత్‌నగర్ కోర్టు ఉపాధ్యక్షుడు మేకల సతీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల సతీష్ మాట్లాడుతూ కుంచా సునీల్ గౌడ్ ఒక ప్రజాప్రతినిధిగా, న్యాయవాదుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా, తెలంగాణ బార్ కౌన్సిల్ మొదటి మెంబర్‌గా, ప్రస్తుతం వైస్ చైర్మన్‌గా రాష్ట్ర న్యాయవాదులకు ఎంతో తోడ్పాటునిచ్చారని గుర్తుచేశారు. న్యాయవాదుల బార్ అసోసియేషన్‌లకు సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిష్కరించడంలో ఆయన పాత్ర అపూర్వమని కొనియాడారు. ఎవరు కాల్ చేసినా ఎప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తిగా కుంచా సునీల్ గౌడ్ గురించి చెప్పారు. నిండు నూరేళ్లు ఆయుష్షుతో, పిల్లలతో కలసి హాయిగా జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలు అందుకోవాలని రాష్ట్ర న్యాయవాదులంతా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు బిక్షపతి గౌడ్, నందుటి సంతోష్ కుమార్ గౌడ్, సింగపంగు రాజేష్, విదేం సాయికృష్ణ, మురళి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# టోనీ అండ్ గై లగ్జరీ హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్ ప్రారంభం



మహేశ్వరం ,నగర నిజం:ప్రతినిధి, మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ చౌరస్తాలో సందీప్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శివారెడ్డి, తిరుపతి రెడ్డి, కిరణ్ కుమార్ నేతృత్వంలో టోనీ అండ్ గై లగ్జరీ హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి,బచ్ పన్ స్కూల్ చైర్మన్ చిగిరింత తిరుపతి రెడ్డి,నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE